RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 30 పేజీలు: 08 సోమవారం 14 జూలై 2025

# బోనాల ఉత్సవాల్లో సీఎం రేవంత్



## అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

ప్రజా గొంతుక డెస్క్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి రేవంత్ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్లు సీఎం తెలిపారు. సీఎంతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బంగారు దత్తాత్రేయతోపాటు పలువురు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# న్యాయం కావాలి సారీ కాదు

### లాకప్‌డెత్ మరణంపై విజయ్

ప్రజా గొంతుక డెస్క్ భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయం అని ఆయన వ్యాఖ్యానించారు. చెన్నైలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో విజయ్ నల్ల చొక్కా ధరించి.. 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసున్న ప్లకార్డును పట్టుకున్నారు. 'ప్రభుత్వం నుంచి మనకు ఎక్కువగా సారీ అనే సమాధానమే వస్తోంది. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు.. మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి?





# హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు

ప్రజా గొంతుక డెస్క్ న్యూస్ ఆఫీస్ పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు అనిఅన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు. 'మా గన్‌మెన్ వద్ద నున్న తుపాకీ లాక్కొని మరీ మా సిబ్బందిపై దాడి చేశారు. నాతో సహా పలువురికి గాయాలు అయ్యాయి. ఆఫీస్‌లో నా రక్తం కళ్లజూశారు. ఈ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళ్తాను,న్యాయం జరుగుతుందనే నమ్ముతున్నాము' అని తీన్మార్ మలన్న అన్నారు.

# వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కవిత పై తీన్మార్ మల్లన్ వ్యాఖ్యలు ఖండిస్తున్నామని అన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ .మహిళలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని, కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు.



# నలుగురిని రాజ్యసభకు నామినేట్ చేసిన రాష్ట్రపతి

ప్రజా గొంతుక డెస్క్ నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం, సైన్స్, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.



# తిరగనివ్వను

## అనటానికి మల్లన్నఎవరు?

ప్రజా గొంతుక డెస్క్ బీసీ అయినంత మాత్రాన.. మల్లన్న ఏది పడితే అది మాట్లాడితే కుదరదని కవిత అన్నారు. 'నన్ను బయట తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?. ఈరోజు ఏం జరిగిందో చూశారు కదా.. పరుష పదజాలాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. వెంటనే తీర్మార్ మల్లన్నను అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి ఇంటి బిడ్డలకు ఒక న్యాయం. ఇతరులకు మరొక న్యాయమా? మల్లన్నను అరెస్ట్ చేయకుంటే.. మల్లన్న వెనుక ముఖ్యమంత్రి ఉన్నారుకోవాల్సి ఉంటుంది. మల్లన్నపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. శాసనమండలి చైర్మన్ తన విచక్షణ ఉపయోగించి మల్లన్నను ఎమ్మెల్సీగా డిస్ క్వాలిఫై చేయాలి. ఆడ బిడ్డలు అనుకుంటే మల్లన్న ఇంట్లో నుంచి బయటకురాడు. ఆవేశం వచ్చి జాగృతి కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. అంతమాత్రాన కాల్పులు జరుపుతారా?' అని కవిత ప్రశ్నలు కురిపించారు.





# మహిళలకు గుడ్ న్యూస్..

## జూలై 18లోపు అకౌంట్లోకి డబ్బులు..!

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని మహిళలకు భారీ శుభవార్త. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ రోజు నుంచి వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేయనుంది. ఈ నెల 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ సొమ్ము జమ కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.344 కోట్లు విడుదల చేసింది.

# తల్లీ నీకు వందనం



ప్రజా గొంతుక డెస్క్ మంత్రి నారా లోకేశ్ తల్లీ నీకు వందనం అంటూ తాజాగా ట్వీట్ చేశారు. " తల్లీ మీకు అభినందనలు. పిల్లల చదువుకు తల్లిదండ్రుల్లా ఆలోచిస్తూ కూటమి ప్రభుత్వమే అన్నీ సమకూరుస్తోందని, తల్లికి వందనం పథకం కింద తన ఖాతాలో పడిన 13 వేలుకి మరో రెండు వేలు కలిపి 15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని అందించిన తల్లీ నీకు వందనం. విద్యా వ్యవస్థ బలోపేతానికి మేము చేస్తున్న కృషికి మీలాంటి వారి సహకారం తోడు కావడం చాలా సంతోషం". అని లోకేశ్ పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 14 జూలై 2025

## ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన బుడ్డ భాగ్యరాజ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 13:



మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావును ఆదివారం ఉదయం కాంగ్రెస్ జిల్లా నాయకులు సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. గత వారం రోజుల క్రితం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం కోకాపేట లోని అతని స్వగృహంలో కలిసి ప్రజా క్షేత్రంలో సేవ చేయడానికి తొందరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా పని చేసే జర్నలిజానికి సంపూర్ణ మద్దతు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

–టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిటీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డిని ఆదివారం హనుమకొండ లోని తన నివాసంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ...తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు తాను చేయగలిగిన సహాయ సహకారం అందజేస్తానని ఎల్లవేళలా జర్నలిస్టులకు అండగా ఉంటానని తెలిపారు.జర్నలిస్టులు రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలని సూచించారు.రాజకీయాలకు తావులేని సమాజ చైతన్యం కోసం జర్నలిజం ఉపయోగపడాలని దారి తప్పుతున్న వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు జర్నలిజం ఉపయోగపడాలని అటువంటి సమాజ హిత జర్నలిజానికి ప్రభుత్వాలు,ప్రతిపక్షాలు ఎప్పుడు జవాబుదారీగా పని చేస్తాయని అన్నారు.రాజకీయాలకు అతీతంగా సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తను చేయగలిగిన సహకారం తప్పనిసరిగా అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ తో అన్నారు.ఎమ్మెల్యే దొంతిని కలిసిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బొట్లస్వామిదాస్,కోశాధికారి భానోత్ సురేష్,ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్,సంయుక్త కార్యదర్శి భావండ్ల పెల్లి కిరణ్ కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్,సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా,సభ్యులు శ్రీనివాస్,వై రవికుమార్,గ్యాదే నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల లో సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం లో గాంధీ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోది భారత ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం" లో భాగంగా ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (మూగ జయశ్రీ సీఈఓ) సహకారంతో 500 మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మల్కాజి గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.మల్లారెడ్డి, గీతామూర్తి, విగ్నేష్, గిరివర్ధన్ రెడ్డి, శేఖర్ యాదవ్, ఎం.ఎస్.వాసు,శివాజీ,నటరాజ్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,విజయాందర్,మణికంఠ, తిరుపతయ్య,శంకర్ నాయక్,సంజీవ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి ప్రతాప్, చక్రి, జాన్సీ, మహేష్, ప్రవీణ్ గౌడ్, బలరాం, నాగదీప్ గౌడ్, అరవింద్, సతీష్, గంగాధర్, ఎశ్వంత్, పాపయ్య, జానకిరామ్, ప్రసాద్ శర్మ, రమేష్, బాలరాజు, రాజు, నవీన్ రెడ్డి, అంజయ్య, వీరేశం, నాగమణి, పద్మారెడ్డి, కృష్ణవేణి, దీపిక, సోనీ, శ్రావణ్, రవీందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీను, శ్రవణ్, మూర్తి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్లు నిండిన గోదావరి వారధి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి రావాలంటే ఏళ్ల క్రితం అనేక కష్టాలు ఎదురయ్యేవి.వాహనాల రాకపోకలు సరిగ్గా లేక.మధ్యలో గోదావరి దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సి వచ్చేది. ఏటా శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులు భద్రాచలం గోదావరి అవతల బూర్గంపాడు మండలం గొమ్మూరు నుంచి కాలినడకన, ఆపై పడవలో ప్రయాణించేవారు. అలా వస్తున్న 150 మంది భక్తులు ఒకసారి నీట మునగడంతో.వారధి నిర్మాణం ఆవశ్యకతను పాలకులు గుర్తించారు. ఈ మేరకు గోదావరిపై నిర్మించిన తొలి వంతెనకు ఈనెల 13వ తేదీతో 60 ఏళ్లుపూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం.1959లో శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తులు రెండు పడవలను కట్టుకుని గోదావరి నదిపై ప్రయాణం ప్రారంభించారు. అయితే, వరద ఉధృతితో వారి పడవలు మునిగిపోగా సుమారు150 మంది మృతి చెందారు. దీంతో స్పందించిన నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1959 డిసెంబర్ 16న శంకుస్థాపన చేశారు. వంతెన డిజైన్,నిర్మాణ పర్యవేక్షణ.బాధ్యతలను ముంబైకి చెందిన పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్కు అప్పగించారు.ఆపై అనేక అవాంతరాల నడుమ వంతెన నిర్మాణం సాగుతూ ఆరేళ్లకు పూర్తవగా.1965 జూలై 13న అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభించారు.భద్రాచలం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి రూ.70 లక్షలు వెచ్చించారు.దీన్ని 3,934 అడుగుల పొడవు,37 పిల్లర్లు,ఒక్కొక్క పిల్లర్ మధ్య 106.6 అడుగుల దూరంతో.ముంబైకి చెందిన పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యాన నిర్మించారు.ఈ వంతెనపై ఇన్నాళ్లూ లక్షలాది వాహనాల రాకపోకలు సాగినా పటిష్టంగానే ఉండడం విశేషం.ఈ వంతెనకు ఇంకా సామర్థ్యం ఉన్నా. జాతీయ రహదారి కావడంతో.భవిష్యత్ అవసరాల దృష్ట్యా పక్కనే మరో వంతెన నిర్మించారు. కొత్త వంతెన నిర్మాణానికి 2015లో శ్రీకారం చుట్టగా 2024లో శ్రీరామనమి వేడుకల వేళ అందుబాటులోకి తీసుకొచ్చారు. కొత్త వంతెన నిర్మాణానికి రూ.100 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేయగా.. ముంబైకే చెందిన రాజప్ సంస్థ పనులను దక్కించుకుని 2024 నాటికి పూర్తిచేసింది.భద్రాచలంలో గోదావరిపై 1965లో అందుబాటులోకి వచ్చిన వంతెన ద్వారా నాలుగు రాష్ట్రాల ప్రజలకు రవాణా సదుపాయం ఏర్పడింది. ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు వచ్చివెళ్లే వారికి ఇది వారధిగా నిలుస్తోంది. అప్పుడప్పుడు చిన్న చిన్న మరమ్మతులు తప్ప ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. కాగా, 1986లో మొదటిసారి గోదావరికి 75.6 అడుగుల వరద వచ్చినప్పుడు.. ఉన్నతాధికారులు వంతెనపై రాకపోకలను నిషేధించారు. మళ్లీ 2022లో కూడా అంటే దాదాపు 36 ఏళ్ల తర్వాత భారీగా వరద రావడంతో రాకపోకలను కొన్నాళ్లు నిలిపివేశారు.భద్రాచలం వద్ద గోదావరి వరద ఆరున్నర దశాబ్దాల్లో పలుమార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటింది. ఎప్పుడూ జూలైలోనే గోదావరి నది 11 సార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటడమే కాకుండా.నాలుగుసార్లు మూడో ప్రమాద హెచ్చరికను (53 అడుగులు) సైతం దాటడం గమనార్హం. 1972 జూలై 6న 44.3 అడుగులుగా గోదావరి నీటిమట్టం నమోదైంది.1976 జూలై 22న 63.9 అడుగులు, 1986లో 75.6 అడుగులు,1988 జూలై 29న 54.3, 2002 జూలై 27న 45.8, 2008 జూలై 6న 47.3, 2013 జూలై 19న 57, 2013 జూలై 24న 56.7, 2016 జూలై 12న 52.4 అడుగుల నీటిమట్టం నమోదైంది.ఇక 2022లో జూలై 16న 71.3 అడుగులుగా నీటిమట్టం నమోదు కాగా, 2023లో జూలై 29న 56.1,2024లో జూలై 27న 53.9 అడుగులుగా నమోదైంది. వరదలే కాక గోదావరి ఎండిపోయి ఇసుక తిన్నెలుతేలడానికి కూడా ఈ వంతెన సాక్షిగా నిలిచింది.



## దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో దుర్గమ్మ దేవి బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు.అనంతరం కండ్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుండిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిఎచ్. వేంకటేశం, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, లింగం గౌడ్, ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేశ్, అమరం ముత్యం రెడ్డి, కొత్తపేట శ్రీను, నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి చెక్..బీఆర్ఎస్‌లోకి యువ నేత యుగంధర్

వెలిజర్ల గ్రామంలో గులాబీ కండువా కప్పిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, సంతోష్ నాయక్ ప్రజా గొంతుక/జులై 13.షాద్ నగర్





రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని వెలిజర్ల గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు కావలి యుగంధర్ పార్టీకి గుడ్‌బై చెప్పి శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీలో పని చేసిన కాలంలో తాను అనేక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, సంతోష్ నాయక్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు యుగంధర్‌కు ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, యువత ఆశయాలను బీఆర్ఎస్ ద్వారానే నెరవేర్చుతానని యుగంధర్ చెప్పారు.యువతలో మంచి ఆదరణ ఉన్న యుగ నాయకుడు బీఆర్ఎస్‌లోకి రావడం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నూరిందని నేతలు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాధాన్యమని, పార్టీ మార్పుతో సేవల మరింత విస్తరణకు అవకాశం దొరికిందని పేర్కొన్నారు.



## మంఖల్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖల్ గ్రామంలో జరిగిన శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,నాయకులు భాస్కర్ రెడ్డి,శ్రీకర్ గౌడ్,రాజు నాయక్,మహేష్,కప్పల రాజు,సల్మాన్ రాజు,దేవేందర్,జై సూర్య,బాట రాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కార్యకర్తలకుటుంబాలకుఅండగా

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్

జనసేన పార్టీ మధిర నియెజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్ గారు ,తెలంగాణ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శ్రీ రామ్ తాళ్లూరి గారి సూచన మేరకు మధిర నియెజకవర్గం క్రియ శిలక కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మధిర నియెజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జనసేన కుటుంబాలకు ఆసరా ఉండాలని ఆలోచనలు తో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసైనికుల కుటుంబాలకు భరోసా ను కల్పిస్తుంది అని తెలియజేశారు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సినిమా అభిమానులు , పార్టీ కార్యకర్తలగా మారాలని , మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి యువత బలంతో సాధ్యమవుతుంది అని అయితే ఇప్పుడు యువత ను, కేవలం రాజకీయ స్వార్థ ప్రయోజనలకోసం వాడుకుంటున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో వివిధ పార్టీలకు ప్రాతిమ్నాయం గా జనసేన పార్టీ మారుతుందని రాబోయే రోజుల్లో జనసేన జండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురేస్తామని అదే విధంగా మధిర నియెజకవర్గం లో 125 గ్రామాల్లో జనసేన పటిష్టంగా ఉందని రాబోయే అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో మధిర గడ్డ మీదా జనసేన జండా ఎగరవేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని మధిర నియెజకవర్గ ప్రజలు జనసేన వైపు చూస్తున్నారని తెలియజేశారు, ఈకార్యక్రమంలో ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర ఖమ్మం జిల్లా స్టూడెంట్ వింగ్ నాయకులు గంధం ఆనంద్, బోనకల్ మండల నాయకులు %ంఎ% భజి బాబా, మండల నాయకులు %ంఎ% అఫ్జెల్, %ంఎ% సుభాని, మధిర మండల నాయకులు మోదుగు సైదులు, మధిర మండల నాయకులు గుడుపొగంటి సురేష్, చింతకాని మండల నాయకులు వినోద్, చింతకాని మండల నాయకులు సతీష్, తాటికొండ సుభాష్, దిలీప్ ,ముదిగొండ నాయకులు ప్రభాకర్ ,ఎర్రుపాలెం నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల జాతరలో

## పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహాగణపతి సప్త మాత సహిత దుర్గమ్మ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు వారు నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు ఈ శీను, ఉప్పరి కృష్ణ, ఆకుల ప్రేమ్ కుమార్, విష్ణు యాదవ్, కుమ్మరి పోచయ్య, కుమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, పిట్ల వెంకటేష్, కుమ్మరి శీను, శ్రీశైలం, బండారి ప్రకాష్, కుమ్మరి రాజు, లింగం గౌడ్, మరియు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం దుండిగల్ లోని దాన యాదయ్య ఫంక్షన్ హాల్ లో దుండిగల్ మాజీ సర్పంచ్ సదానందం కుమారుడు ఏలూరి సాయికుమార్ కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్, యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, యువ నాయకులు విష్ణు యాదవ్, నాయకులు ఈ శ్రీనివాస్, మల్లేష్, బిక్షపతి, రవి వర్మ, సోను, యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడు రజనీకాంత్ కు ఘన నివాళి అర్పించిన ఎస్ఎస్ సాజిద్

ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్,(జులై 12)సూర్యాపేట:

పూసర్ల రజనీకాంత్ జ్ఞాపకార్థంగా పండ్ల పంపిణీ చేసిన ఎస్ఎస్ సాజిద్. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం ఎక్స్ రోడ్ అంబేద్కర్ బొమ్మ దగ్గర మిత్రుని 18వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వంలో స్నేహ బంధానికి సాటైనది ఏదీ లేదని మిత్రుడు భౌతికంగా మా మధ్య లేకపోయినా మాతో కలిసి కష్టసుఖాలలో పాలు పంచుకున్న రోజులు, మాపై చూపించిన ఆదరాభిమానాలు మరిచిపోలేనివని మిత్రునితో గడిపిన రోజులను గుర్తుకు చేసుకున్నారు. చనిపోయి18 సంవత్సరాలైనా మా హృదయాల్లో పదిలంగా ఉన్నారని అన్నారు.18 సంవత్సరాల నుండి మిత్రుని జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం పేదలకు ఉపయోగపడే విధంగా ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొప్పని శ్రీకాంత్,కుమార్, మీసాల అశోక్, సోని,రహీం,అమర్,నాగరాజు, శ్రీను, సామ శ్రీనివాస్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, గాలి వినోద్ కుమార్, జయ సింగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై గ్రామస్తులు మరియు రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లోనిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి. సామ నిషికాంత్ రెడ్డి. మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## మధిర మండల పరిధిలోని తాగునీటి సమస్య గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు









గ్రామపంచాయతీలో నిధులు లేవు మేమేం చెయ్యం మీరు చేసుకునేది ఏమైనాఉంటే చేసుకోండి అంటూ ప్రజలపై తిరగబడుతున్న రాయపట్నం కార్యదర్శి మండల స్థాయిఅధికారులకు సమస్యను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోని వైనం గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని పూర్తిగా విస్మరించిన ఉన్నత అధికారులు- వీధులన్నీ చెత్తాచెదారంతో నిండి దుర్గంధ భరితం డ్రైనేజీల్లో నీళ్లు నిలిచి డెంగ్యూ మలేరియా వ్యాధికి కారణమైన దోమలు ఈగలు క్రిమికీటకాలతో ప్రజలుతున్న సీజనల్ వ్యాధులు అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని గ్రామ పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి.మధిర పరిధిలోని రాయపట్నం గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని ఉన్నత స్థాయి అధికారులు. ఎవరైనా అడిగితే నిధులు లేవు నన్నేమి చేయమంటారూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పే కార్యదర్శి అడిగిన వారిపై తిరగబడుతున్నారని రాయపట్నం గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. మధిర మండల పరిధిలోని కొన్ని గ్రామాల ప్రజలు అవస్థ పడుతున్నారు. ఉన్నతాధికారులు గ్రామస్థాయిలో ఉన్న పారిశుద్ధ్యాన్ని పూర్తిగా విస్మరించారని ఇంట్లో వాడిన మురుగునీరు, రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజీల్లో నిలిచి దుర్గంధాన్ని వెదజల్లుతూ చుట్టుపక్కల ఇంటిలో నివసించే వారికి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. కనీసం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే సమయంలో కూడా బ్లీచింగ్ తో కూడా క్లీన్ చేయలేని పరిస్థితిలో రాయపట్నం గ్రామపంచాయతీ ఉంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నీళ్లు నిలిచి ఆ ప్రాంతంలో ఉన్న వారు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు ప్రజలు. ఈ సమస్యల నుండి ఆ గ్రామ ప్రజలు అనేకమార్లు గ్రామ కార్యదర్శి తెలియజేసిన కూడా ఫలితం లేకుండా పోయింది ఉన్నతాధికారులు కలగజేసుకొని గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి త్రాగునీరు పారిశుద్ధ్యం పై చర్యలు చేపట్టి ప్రజలను ఆరోగ్య పాలు కాకుండా చర్యలు చేపట్టాల్సిందిగా గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. సమస్యల పరిష్కారం కానీ పక్షంలో మండల కేంద్రం లో ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నాలు కలెక్టర్కు ఫిర్యాదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట నున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

## గ్రామ సుభిక్షం కోసం అమ్మవార్ల మహా జాతర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండల పరిధిలోని గొంపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవార్ల జాతర రంగ రంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రెండు రోజులు శుక్రవారం, శనివారం, వందలాది మంది మహిళలు మేళ తాళాలతో,భజ భజంత్రీలతో నీళ్ల బిందెలతో ఆలయానికి వెళ్లి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.చివరి రోజు అయిన నేడు ఆదివారం గ్రామ సరిహద్దుల్లో పొలిమేర స్తంభాలు ఏర్పాటు చేశారు.అనంతరం గ్రామంలోని గ్రామస్తులందరూ మేళతాళాలతో ఆలయం వద్దకు వెళ్లి ప్రసాదం నైవేద్యంగా పెట్టి,కోళ్లు,మేకలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, కొత్త సత్యనారాయణ, గూడపాటి నాగ శ్రీను, బండారు శివయ్య, ముత్యాల ప్రసాద్, గూడపాటి రామకృష్ణ, ముల్లంగి రవి, గూడపాటి రమేష్,తన్నీరు ప్రసాద్, నెక్కంటి సత్యనారాయణ, గొడవర్తి మురళి, తోటమల్ల గోపాలరావు, కొంగరు రాజా, సందీప్, తోట మల్ల రవి, కొంగరు మురళి,చిట్టిమల్ల మురళి, తోటమల్ల కృష్ణారావు, కొంగరు శ్యామసుందర్, గూడపాటి అప్పారావు,పుప్పాల వెంకటరమణ,కొత్త సుధాకర్,వందే కృష్ణమేడబత్తిని గోవర్ధన్,యాసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్,మాజీ వార్డు మెంబర్లు, మహిళలు, గ్రామస్తులు, భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ కాలనీలోనిబోనాల మహోత్సవంలో పాల్గొన్న దేపభాస్కర్ రెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని శ్రీరామ్ కాలనీ బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ం% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మన్నె రవి కుమార్, జహంగీర్, మాజీ కౌన్సిలర్ యాదగిరి,బాబు, పాండు బిక్షపతి మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు......

## బోనాల పండుగల రామకోటి రామరాజు దంపతులు

ప్రజా గొంతుక గజ్వేల్



ఊరువాడా జరుపుకునే పండుగ బోనాల పండుగ అని ఆషాడమాస బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం నాడు భాగ్యనగరంలోని ఉర్దుయంజాల్ లోని కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష దంపతులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....కోరిన కోరికలు తీర్చే తల్లి మైసమ్మ తల్లి అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతు సంతోషంగా ఉండాలని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 14 జూలై 2025



## ఎల్లమ్మ తల్లి దయ వల్ల ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై13//

ఎల్లమ్మ తల్లి దయ వల్ల ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని రాయారావు చెరువు కట్ట పై గల రేణుక ఎల్లమ్మ తల్లి కి ఆదివారం నాడు కురుమ సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించుకున్నారు.కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి దయ వల్ల ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని,పాడి పంటలు పండి రైతన్నలు చల్లగా ఉండాలని కోరారు.అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్,నాయకులు సత్యం గౌడ్,సూరారం నర్సింలు,పట్టణ పార్టీ అధ్యక్షుడు భిక్షపతి,కుమ్మరి నగేష్,బాల్ రెడ్డి,తంగేడు పల్లి ఆంజనేయులు గౌడ్,రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా
### అన్నెపు ప్రభు ముదిరాజ్ నియామకం

వ్యక్తిగతంగా సన్మానం చేసిన సాయి కిరణ్ గురుస్వామి ప్రజా గొంతుక/



శంషాబాద్ టౌన్: ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా అన్నెపు ప్రభు ముదిరాజ్ నియమితులయ్యాడు. ఈ సందర్భంగా శంషాబాద్‌లో సాయి కిరణ్ గురుస్వామి వ్యక్తిగతంగా అతడిని సన్మానించాడు. అనంతరం అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా మాట్లాడాడు.ఈ సందర్భంగా సాయి కిరణ్ గురుస్వామి మాట్లాడుతూ %-% "కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే శక్తివంతమైన నేతగా అన్నెపు ప్రభు ముదిరాజ్ను నేను ఎప్పటినుంచో చూశా. ఈ పదవి ఆయనకు న్యాయంగా లభించింది. జిల్లాలో కార్మికుల సమస్యలపై ఆందోళనలతోనూ, చట్టబద్ధమైన పోరాటాలతోనూ సంఘం గొప్ప స్థాయికి చేరుతుంది" అని అన్నాడు.అన్నెపు ప్రభు ముదిరాజ్ స్పందిస్తూ %-% "ఈ బాధ్యత నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. కార్మికుల శ్రేయస్సు కోసం నిష్ఠతో పనిచేస్తాను" అని తెలిపాడు.



## అంగరంగ వైభవంగా మరిడమ్మ జాతర

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గల రెండేళ్లకు ఒకసారి నిర్వహించే గ్రామ దేవతల జాతర మహోత్సవం అంగరంగ వైభవ వేడుకలకు ఆదివారం వేదికగా నిలిచింది. జాతర మహోత్సవంలో భాగంగా తొలి పండుగగా మరిడమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆదివారం ఉదయాన్నే అమ్మవార్ల ప్రతిరూపాలైన శక్తి స్వరూపాలు పూనకాలతో మేళ తాళాల నడుమ డప్పు, సన్నాయి వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఘనంగా మరిడమ్మ తల్లికి ఆహ్వానం పలికారు. చేతిలో వేపాకు రెబ్బలు, ముఖమంతా పసుపుతో ఎర్రటి కుంకం బొట్టుగా ధరించి ఆదిపరాశక్తులు నృత్యాలు చేస్తుంటే భక్తులు మరిడమ్మ సేవలో పాలుపంచుకున్నారు. అమ్మవార్లకు 108 బిందెలతో పసుపు, కుంకుమ కలిపిన నీళ్లతో నిండు స్నానాలు జలాభిషేకంగా గ్రామంలోని భక్తులు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మరిడమ్మ తల్లికి పూజ గది వద్ద ప్రత్యేకమైన పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మరిడమ్మ తల్లి స్వరూపంగా గరుడ దీపాన్ని అమ్మవారి స్వరూపంలో గల దేవర బాల శిరస్సును పెట్టుకొని గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి భక్తుల ఇంట ప్రత్యేక పూజలను అందుకున్నారు. మరిడమ్మ వృక్షం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనమైన పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దల్లి హరిబాబు, గోసుల వెంకటేశ్వరరావు , పిట్ట కృష్ణారెడ్డి, డింగి అప్పన్న, మద్ది రాము రెడ్డి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, అచ్చి శ్రీనివాస్ రెడ్డి,మామిడి రాజు, డింగి రాంబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంబాల కళారంగంలో నంది అవార్డు అందుకున్న జాజాల బాలయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




త్యాగరాయ గానసభ హైదరాబాద్ చిక్కడపల్లి లోని తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో తెలుగు ఇండియన్ కల్చరల్ నేతృత్వం లోనిర్వహించిన శ్రీ నందమూరి తారక రామారావు,పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు 2025 సందర్భంగా నంది అవార్డు మరియు ప్రశంసా పత్రంను పంబాల కళారంగంలో అందిస్తున్న విశిష్టమైన సేవలకు గుర్తింపుగాసిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లద్నూరు గ్రామానికి చెందిన కళాకారుడు జాజాల బాలయ్య కి,ఒగ్గు కళా రంగంలో రాగుల సారయ్యకు దైవజ్ఞ శర్మ పండితులు గౌరవ అధ్యక్షులు తెలుగు వెలుగు సాహితి వేదిక వంగాల శాంతి కృష్ణ ఆచార్య, వలబోజు మోహన్ రావు పినపల్లి చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి తెలుగు వెలుగు సాహితి వేదిక డా:వలబోజు మోహన్ రావు జాతీయ అధ్యక్షులు తెలుగు వెలుగు భాస్కరరావు అందజేశారు.అవార్డు అందుకున్న బాలయ్య ను పలువురు అభినందించారు.




## ఉద్యమకారుడు కీ.శే" నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి భువనగిరి జులై 13 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి నల్లగొండ జిల్లా జైలులో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం డాక్టర్ చెరుకు సుధాకర్ తో 26 రోజులు జైలు జీవితం గడిపి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన నకిరేకల్ నియోజకవర్గం నోముల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మలిదశ పోరాటంలో అనేక పోరాటాలు చేసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలసి పనిచేసి అకాల మరణం పొందడం పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేస్తూ భువనగిరి జిల్లాకు చెందిన మలిదశ పోరాట యోధుడు సంగిశెట్టి క్రిస్టఫర్ సూచన మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, కరీంనగర్ జిల్లా ఉద్యకారుల సహకారంతో ఆ కుటుంబానికి నోముల గ్రామానికి చెందిన సహచర ఉద్యమకారుడు ఆర్ఎంపీ డాక్టర్ శ్రీధర్ తో (10,300) పది వేల మూడువందల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. రానున్న కాలంలో నాగరాజు కుటుంబానికి ఉద్యమకారులు ఎల్లవేళలా అండగా ఉంటారని వారన్నారు

## వేములనర్వ శివారులోసినీ కళాకారులకు స్థలాల పంపిణీ


కేశంపేటలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి
ప్రజా గొంతుక/షాద్ నగర్




కేశంపేట మండలం: తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములనర్వ గ్రామ శివారులో జరిగిన ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు స్థలాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీ, పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. సినీ రంగానికి సేవలందిస్తున్న కళాకారులకు నివాస స్థలాలుగా భూములు ఇచ్చిన ఈ కార్యక్రమం చిత్రపరిశ్రమలో హర్షాతిరేకాలు కలిగించింది.తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ %-% "తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్ట్ డైరెక్టర్లు, సాంకేతిక నిపుణులకు స్థలాల రూపంలో నివాస భద్రత కల్పించడమే ఈ ప్రయత్నం లక్ష్యం. ఇది ఎంతో ప్రోత్సాహకరమైన ముందడుగు" అని పేర్కొన్నారు.

## ఘనంగా రాళ్లగూడలో పోచమ్మ బోనాలు

కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రత్యేక పూజలు ప్రజా గొంతుక/



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాళ్లగూడ గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం ఎంతో వైభవంగా నిర్వహించబడింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను అమ్మవారికి సమర్పిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాళ్లగూడ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, సాయి కుమార్, కార్తీక్, భారత్ తదితరులు అతిథికి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అతిధులను సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన అన్నెపు ప్రభు "పోచమ్మ బోనం మన పల్లె సంస్కృతికి ప్రతిరూపం. ఈ పండుగ భక్తి, భౌతికతతో కలసిన గ్రామ జీవనశైలికి అద్దం పడుతుంది. సమూహ ఐక్యతకు పోచమ్మ బోనం చిహ్నంగా నిలుస్తోంది. గ్రామాభివృద్ధికి కార్మిక సంఘం తరపున తోడుగా నిలుస్తాం" అని పేర్కొన్నారు.




## భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జూలై 14, 15, 16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజులపాటు మెగా ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఆధార్ కార్డులలో పేరులో తప్పులు, పుట్టిన తేది, చిరునామా, లింగం, ఫోటో, మొబైల్ నంబర్, ఐరిస్, ఫింగర్‌ప్రింట్ వంటి బయోమెట్రిక్ వివరాలలో సవరణలు చేయించుకోవచ్చు. అలాగే ఇప్పటివరకు ఆధార్ నమోదు చేయించుకోని పిల్లలు, వృద్ధులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ నమోదు చేసుకోవచ్చని సూచించారు.అయితే ఆధార్ సవరణలు చేయించుకోవాలనుకునే వారు సంబంధిత నిర్దేశించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి, క్యూలైన్, కౌంటర్లు, సహాయక బృందాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు వినియోగించుకుని తమ ఆధార్ సమాచారం సరిచేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.



## క్యూ న్యూస్ ఆఫీస్ తీన్మార్ మల్లన్న పై దాడినీతీవ్రంగా ఖండించిన తీన్మార్ మల్లన్న టీం

మధిర నియోజకవర్గ ఇంచార్జి కాశీబోయిన అయ్యప్ప.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ ఏదైనా ఆరోపణలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప దాడికి పాల్పలడం పిరికిపందచర్య ఎమ్మెల్సీ కవిత కు బీసీ లకు ఏం సంబంధం ఇక ఊరుకునేదే లేదు బస్తి మే సవాల్ తీన్మార్ మల్లన్న పై ఈగ వాలిన ప్రగతి భవన్ స్తంభాలను కదిలిస్తాం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బీసీలపై రాని ప్రేమ ఇప్పుడు ఎందుకు వస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల 42 శాతం రిజర్వేషన్ కల్పించడం తీన్మార్ మల్లన్న గలమే ముఖ్య కారణం బీసీల పార్టీ రాబోతుంది అన్నందుకే పంచలు తడుపుకుంటున్న అగ్రవర్ణాలు వందకి 100% బీసీల పార్టీ నిర్మించి తీరుతాం అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ చారిత్రాత్మక నిర్ణయం.సమతా ప్రకాష్

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ...రాహుల్ గాంధీ భారత్ చోడో యాత్ర మొదలుపెట్టి భారత్ జూడో యాత్రలో బీసీలకు 42% ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అమలు చేయడం హర్షం వ్యక్తం.. భావిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలో.. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో.. పెద్ద ఎత్తున.. ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ చారిత్రాత్మక నిర్ణయం సమత ప్రకాష్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంది కాబట్టే రిజర్వేషన్లు కల్పించి వారికి సముచిత స్థానం కల్పించిందన్నారు. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.సామాజిక విప్లవానికి నాంది పలికి చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు.. కానీ కనీసం హర్షించే (స్పందించే) స్థితిలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు.ఎవరు దొంగలు అనేవిషయం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు.కేంద్రంలోని బిజెపికి అన్ని బిల్లులకు వాళ్ల హయంలో బిఆర్ఎస్ మద్దతు ప్రకటించిందన్నారు.బీసీల పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీలకి చిత్త శుద్ధి లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆరోపించారు. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటుందన్నారు.బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ మార్క్ అని సమత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు



# కంటి చూపు కల్పించిన సుంకిరెడ్డి

ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వేలమందికి వెలుగు చూపిన ఐక్యత ఫౌండేషన్
ప్రజా గొంతుక /కల్వకుర్తి

పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయం సంయుక్తంగా నిర్వహించిన తొమ్మిది రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శిబిర విశేషాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "గత సంవత్సరం నుండి నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఉచిత కంటి శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రజల స్పందనతో మరింత ఉత్సాహంతో సేవలను విస్తరించాం. కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచిత పరీక్షలు, అద్దాలు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు అందించాం" అని తెలిపారు.శిబిర విశేషాలు:మొత్తం 6 వేల మందికి పైగా హాజరయ్యారు4,400 మందికి కంటి పరీక్షలు 3,000 మందికి ఉచిత అద్దాల పంపిణీ? 176 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసి, 153 మందికి విజయవంతంగా చికిత్సలుఈ శిబిరం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఇలాంటి ఉచిత శిబిరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, నాగిళ్ల శివ, శ్రీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది రజనీకాంత్ కు ఘన నివాళి

కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ
ప్రజా గొంతుక న్యూస్,(జులై 13)సూర్యాపేట:



పట్టణానికి చెందిన దివంగత న్యాయవాది పూసర్ల రజనీకాంత్ జ్ఞాపకార్థంగా ఆయన మిత్రుడు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఖమ్మం ఎక్స్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మిత్రుని 18వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అలాగే పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాజిద్ ఖాన్ మాట్లాడుతూ విశ్వంలో స్నేహ బంధానికి సాటైనది ఏదీ లేదని లేదన్నారు. మిత్రుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినా మాతో కలిసి కష్టసుఖలలో పాలు పంచుకున్న రోజులు, మాపై చూపించిన ఆదరాభిమానాలు మరిచిపోలేనివని చెప్పారు. మిత్రునితో గడిపిన రోజులను గుర్తుకు చేసుకున్నారు. తమను వీడి 18 సంవత్సరాలైనా మా హృదయాల్లో పదిలంగా ఉన్నారని అన్నారు. వరుసగా 18 సంవత్సరాల నుండి మిత్రుని జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం పేదలకు ఉపయోగపడే విధంగా ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొప్పని శ్రీకాంత్,కుమార్, మీసాల అశోక్, సోనీ,రహీం,అమర్,నాగరాజు, శ్రీను, సామ శ్రీనివాస్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, గాలి వినోద్ కుమార్, జయ సింగ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ స్టేట్ డాక్టర్స్,మెడికల్,హెల్త్ చైర్మన్ గా డా.యం రాజీవ్

పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఉత్తర్వులు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



కాంగ్రెస్ పార్టీ స్టేట్ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా డాక్టర్ యం రాజీవ్ నియమితులయ్యారు. పీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ల సమక్షంలో శనివారం రాజీవ్ నాయకు నియామక పత్రాన్ని అందజేశా రు. ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేశామని ప్రకటనలో తెలిపారు. డాక్టర్ యం రాజీవ్ 2024 నుంచి మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. 2018-2021 మధ్య తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసి యేషన్ (టీ జూడా) అధ్యక్షుడిగా, 2021-2022లో తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేష న్ స్టేట్ ప్రెసిడెంట్గా పనిచేశారు. 2021-2024 వరకు టీ జూడా చీఫ్ అడ్వైజర్గా, 2024లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించా రు. ఈ సందర్భంగా డా. యం రాజీవ్ మాట్లా డుతూ.. పార్టీ తనకు నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఈ అవకాశం కల్పించిన ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు,పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి దామోదర అభినందనలుచైర్మన్ గా నియమితులైన రాజీవ్ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. తన నియామకానికి సహక రించిన మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత వి ద్యావంతులు రాజకీయాల్లోకి రావడం అభినందనీ యమని, ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదివిన డాక్టర్ రాజీవ్ సేవలు వైద్య రంగానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను మరింత మెరుగుపర్చడానికి కృషి చేయాలని, రోగ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని రాజీవ్కు సూచించారు

# ఎన్,రామచంద్రరావు పర్యటనను విజయవంతం చేయాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్
ప్రజా గొంతుక న్యూస్, (జులై 13)సూర్యాపేట:



ఈనెల 14వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్,రామచంద్ర రావు సూర్యాపేట నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా మధ్యాహ్నం 3:00 గంటలకు సూర్యాపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్స్ లో సోమవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలో నిర్వహించే కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు . కావున సూర్యాపేట నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ బూత్ నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుల వారికి స్వాగతం తెలిపి వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



# గ్రామపంచాయతీ మల్టీపర్పస్ అసోసియేషన్ నూతనకమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా షేక్ బషీర్ ఉపాధ్యక్షులుగా వనపర్తి జగదీష్ ఏకగ్రీవం ఎన్నిక
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్

తిరుమలాయపాలెం మండల గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని 40 గ్రామపంచాయతిల సిబ్బంది సమావేశమై నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షుళ్ళు కార్యదర్శిని. సలహాదారున్ని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడుగా కాకరవాయి ఎస్.కె బషీర్ ని ఉపాధ్యక్షులు గా దమ్మాయిగూడెం వనపర్తి జగదీష్ తిప్పారెడ్డిగూడెం పోలెపొంగు శ్రీను కార్యదర్శిగా పిండిప్రోలు మీగడ సైదులు సలహాదారుడిగా కోక్కిరేణి ఎస్.కె పాషా కార్యవర్గ సభ్యులుగా మాచర్ల శీను భాషబోయిన వెంకటేశ్వర్లు సిహెచ్ఎల్లయ్య జిఉప్పలయ్య ధరావత్ సురేష్ జి మోహన్ కొమ్ము రవి వీరన్న సంగయ్య తావూరి అనంతారపు భాగ్యలక్ష్మి డి సుధాకర్ నీ మొత్తం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది 140 మంది కలిసి ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్నికైన ఎస్ కే బషీర్ ఉపాధ్యక్షులు వనపర్తి జగదీష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల హక్కుల సాధనకై తాము శక్తివంచ లేకుండా కృషిచేసి పని చేస్తామని వారు తెలిపారు,

# ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం

ఆరోగ్యమే మహాభాగ్యం విశాల శ్రావణ్ రెడ్డి ప్రజా గొంతుక/షాద్ నగర్






షాద్నగర్ పట్టణం మహబూబ్నగర్ రోడ్డులో గుండు మహేష్, ఉదయ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు విశాల శ్రావణ్ రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం జిమ్ను ప్రారంభించి, యాజమాన్యాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి. వ్యాయామం మన శరీరానికే కాదు, మనస్సుకూ శ్రేయస్కరం. ఇటువంటి ఆధునిక జిమ్ కేంద్రాలు యువత ఆరోగ్య అభివృద్ధికి ఉపయోగపడతాయి" అని అన్నారు.ప్రాంత యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఫిట్నెస్ కేంద్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 14 జూలై 2025



## కల్తీ కల్లు బాధితుల కుటుంబాలను పరా మర్శించిన ఐలాపురం రాజశేఖర్

ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్పల్లి ప్రాంతంలోని హైదర్ నగర్ లోని షంషిగూడ కల్లు కంపౌండ్ లో కల్తీ కల్లు తాగి ఇప్పటి వరకు 09 మంది మరణించారు, కొంతమంది చికిత్స తీసుకుంటున్నారు. వారి కుటుంబాలను సీపీఎం పార్టీ కూకట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని కుటుంబాలను పరామర్శించారు వాళ్లు మాట్లాడుతు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రయివేట్ హాస్పిటల్ లలో వైద్యం తీసుకుంటున్న బాధితులకు ఉచితంగా మెరుగైన వైద్యం అదించాలని అన్నారు. ఈ డిమాండ్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్కారం చెయ్యాలి అన్నారు అవి కల్తీ కల్లు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని,కల్తీ కల్లు తాగి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని,కల్లు కంపౌండ్ యాజమాన్యం ప్రభుత్వం కల్తీ కల్లు కలిసిన కంపౌండ్ మూడు కంపౌండ్ యాజమాన్య ల పై హత్య నేరం కింద కేసు లు నమోదు చెయ్యాలని,ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని,తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్తీ కల్లు లేకుండా చర్యలు తీసుకోవాలని,ఎక్సైజ్ అధికారులు ప్రతిరోజు రెండు పూటలా తనిఖీలు చేయాలి లేని పక్షం లో బాధితులను సమీకరించి వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉధృతం చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం ను హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు దెందుకూరు గ్రామంలో శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం దెందుకూరు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇల్లు లేని నిరుపేదలకు గ్రామంలో62 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవ్వగా అట్టి ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొని ఆనాడు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో అనేకమంది ఇల్లు లేని సమస్యను భట్టి విక్రమార్కకి చేరవేగా ఆనాటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు అమలపరుస్తున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని ఇది నిజంగా పేదలకు పండగ లాంటి వాతావరణం అని మధిర నియోజకవర్గ ప్రజలు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణ గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆళ్ల శ్రీనివాసరావు మరియు మధిర మండల కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ బీసీ సెల్ మండల అధ్యక్షులు సిలువేరు బుచ్చిరామయ్య మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు గ్రామశాఖ వూట్లరాంబాబు గ్రామ కాంగ్రెస్ నాయకులు. రాయల ప్రసాదు షేక్ హుస్సేన్ నన్నే బోయిన పిచ్చయ్య కుదారపు కృష్ణ యడ్లపల్లి సీతారామయ్య వీరయ్య సంగయ్య పగిడిపల్లి సంజీవయ్య సొసైటీ డైరెక్టర్ నన్నే బోయిన గంగరాజు ఇందిరమ్మ కమిటీసభ్యులు పమ్మిడి కృష్ణ పగిడిపల్లి బాబు షేక్ మస్తాన్ నన్నేబోయిన శివలీల పగిడిపల్లినాగేంద్ర ఇండ్లలబ్ధిదారులు మరియు గ్రామ కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 13 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగాయ పల్లి గ్రామ యూత్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన బిఆర్ఎస్ మండల యువత విభాగం అధ్యక్షుడు తాటి పవన్ గుప్తా . క్రికెట్ కిట్ అందజేయడం పట్ల యూత్ సభ్యులు పవన్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పవన్ గుప్త మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని అన్నారు.




## చెస్ పోటీలు విద్యార్థులలో మేధాశక్తిని పెంచుతాయి

జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్
ప్రజా గొంతుక న్యూస్,(జులై 13)సూర్యాపేట:

చెస్ పోటీలు విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందిస్తాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం నందు ఆదివారం సాయంత్రం జిల్లా స్థాయి అండర్ 13 చేస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం భారతదేశంలో పురాతన కాలం నుండి ప్రసిద్ధి చెందినదని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకి బానిసలు కాకుండా ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడల వలన విద్యార్థులు చదువులో కూడా చురుగ్గా తయారవుతారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతను నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో అండర్ 13 బాలుర విభాగంలో మొదటి బహుమతి రక్షిత్ చారి, రెండవ బహుమతి అఖిలేష్, మూడవ బహుమతి విక్రాంత్ రెడ్డి, నాలుగవ బహుమతి గౌతమ్ కృష్ణ గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి అనంత లక్ష్మి, రెండవ బహుమతి యోచన సిద్దార్ధ కొమల్, మూడవ బహుమతి కుషాలి రెడ్డి గెలుపొందారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి లి రంగారెడ్డి, జానయ్య, నరసింహారావు, భిక్షపతి , కళ్యాణ్, భిక్షం, మురళి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి
ప్రజా గొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి జులై13//

అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు.ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం నాడు కౌడిపల్లి మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వాహకులు ఆహ్వాన మేరకు పండగ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలతో కలిసి బోనం ఎత్తుకుని అమ్మ వారి కి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు.నిర్వాహకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ ప్రజలు స్థానికులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.




## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి వదినమ్మ గారికి జన్మదిన శుభాకాంక్షలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 13 ( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), ఎస్విఆర్ రాజు యాదవ్, మరియు ఈ ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులుజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి వదినమ్మ గారికి పూల మొక్క ఇచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు బండ్ల జ్యోతి వదినమ్మ పై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), 24వ, వికేఎంఆర్ నాయకులు రాజు యాదవ్, మరియు వి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హర్షనీయం.

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 13 :



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు,బండారి గంగాధర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులుకు బీసీ వర్గాల ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా బీసీ నాయకులు బండారి గంగాధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం 19వ డివిజన్ బంజర కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి వెంకటేశ్వర్లు అకాల మృతి చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ రాములు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభపోస్టర్ల ఆవిష్కరణ

పోరాట యోధుడికి వినమ్రంగా జోహార్లు అర్పించుదాం మాస్ లైన్ నాయకుడు ఓరుగంటి శ్రీను

ప్రజా గొంతుక జులై 13 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి:సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభ ఈ నెల 16 న ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరుగుతుందని ఈ సభ కోసం ముద్రించిన ప్రచార వాల్పోస్టర్లను ఆదివారం ములకలపల్లి మండలంలో రంగాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి శ్రీను ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ సందర్భంగా ఓరుగంటి శ్రీను మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్,పార్టీ జిల్లా నాయకులు గండి యాదన్న స్థూప ఆవిష్కరణ జెకే బస్టాప్ సెంటర్లో ఉంటుందని,అక్కడి నుండి ప్రదర్శనగా ఎల్లన్న భవన్ కి చేరుకొని అమరుడు కామ్రేడ్ ఎల్లన్న అమరుల స్థూపాన్ని ఆవిష్కరించుకొని అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు.ఈ బహిరంగ సభకు పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్ ఠాగూర్,రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,కార్యదర్శి వర్గ సభ్యురాలు రాయల రమ,కేజీ రామచంద్రరావు,కెచ్చల రంగారెడ్డి మరియు నాయిని రాజు తదితరులు ఈ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు.విప్లవ అభిమానులు ప్రజలు ఈ ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాస్కారావు సూరిబాబు రాంబాబు సురేంద్ర మహేష్ మరియు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## మీది అబద్ధాల కాంగ్రెస్.లావణ్యజగన్

మాది అద్భుతాల బీఆర్ఎస్....కెసిఆర్ ను తిట్టే అర్హత మీకు లేదు.. తెలంగాణ ముద్దుబిడ్డ కవితక్క.. బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు , జాగృతి నేత ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలులావణ్య జగన్ మాట్లాడుతూ... అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీది.. అధికారంలో ఉన్న పదేళ్లలో అద్భుతాలు సృష్టించిన చరిత్ర కేసీఆర్ ది.. మీరా మా గురించి మాట్లాడేది.. మరోసారి మా కెసిఆర్ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు.. అంటూ మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడే నైతిక హక్కు లేదని టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మహిళా ఉపాధ్యక్షురాలు ఆమె స్పందిస్తూ కెసిఆర్ బీసీలకు చేయలేదు అంటున్న నాయకులు కేసీఆర్ కిట్లు బీలకు వర్తించలేదా, కళ్యాణ లక్ష్మి చెక్కులు బీసీలకు రాలేదా.. రైతుబంధు పడలేదా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆసుపత్రుల్లో ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లలు పుడితే 12 వేల చొప్పున ఇచ్చిన మొత్తం బీసీలకు అందలేదా చెప్పాలన్నారు. కెసిఆర్ బీసీలకు 62 శాతం రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే వారికి 50 శాతం కంటే ఎక్కువ అవసరం లేదని సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలకు, ఒంటరి మహిళలకు అత్యధిక పెన్షన్లు కెసిఆర్ హయాంలోనే వచ్చాయని, కెసిఆర్ పథకాలు అన్నిటిని కాపీ కొట్టి ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులవి నోరు తెరిస్తే అబద్ధాలేన ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడు బీసీల రిజర్వేషన్లు అడ్డుకొని ఇప్పుడు 42 శాతం ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ కవితపై మాట్లాడే నైతిక హక్కు లేదు తెలంగాణ ముద్దుబిడ్డ కవితపై మాట్లాడే హక్కు లేదని స్పష్టం చేశారు..

## కాటమయ్య రక్షణ కవచంపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల జులై 13 :



హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామం లో గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు ఏరుకొండ సంతోషం, మార్క శ్రీనివాస్ అధ్యక్షతన కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్క రామన్న గౌడ్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచం పై అవగాహన నిర్వహించి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమయ్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ ఇచ్చి, కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీమోకులను వినియోగించి గీత కార్మికులు ప్రాణాలు కాపాడుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు వరంగల్ జిల్లా కాటమయ్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ తాళ్లపల్లి నరసయ్య గౌడ్, ట్రైనర్స్ మోడెం రాజేందర్ గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, గునిగంటి బుచ్చి రాములు గౌడ్, తడక వేణు గౌడ్, పంజాల సాంబరాజు గౌడ్, కొత్తకాండ సదానందం గౌడ్, మచ్చ గురువయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నాగపూరి రాజయ్య గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారులు స్థానిక గీతా కార్మికులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు
## విడుదల చేసిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక జూలై 13 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలం పూసుగూడెం సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల ద్వారా దిగువ ప్రాంతాలైన ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని రైతులకు వ్యవసాయ అవసరాల కోసం సాగునీటిని విడుదల చేసిన అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.రైతు కష్టాన్ని ప్రభుత్వం అర్థం చేసుకుంటూ ప్రతి ఎకరం పండాలని ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు సాగునీటి అవసరాలను తీర్చేందుకు తక్షణమే చర్యలు తీసుకుని దిగువకు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో దీప దూప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్రసర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ హైదరాబాదులో రేపటి నుంచి 16వ తారీకు వరకు నిర్వహించే పంచకుండాత్మక చండీ కుబేర పాశు పతయాగ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కి అందజేశారు.అనంతరం రాజుపేట కాలనీలో నంద్యాల వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి మరియు మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత బ్రాహ్మణ మహా
## సంఘ గురు పురస్కారాలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 13( ప్రజా గొంతుక ):



అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు ఈనెల 15వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ లోని నరసారావు పేట లో జరుగుతాయని సంఘ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి గురు పురస్కారానికి మల్దకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రాహ్మణ ప్రధాన అర్చకులు సహస్రాధిక (1050) విగ్రహ ప్రతిష్టాపన రమేషాచారి ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద శర్మ సిద్ధాంతి, టెక్నికల్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ లంకా ప్రసన్న కుమార్ లు తెలిపారు. ఈనెల 15న నరసరావుపే టలోని కాసు కళ్యాణమండపంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. పంచాంగం ఈనెల 13, 14వ తేదీలో అఖిలభారత పంచాంగ కర్తల నిష్ణాతుల సమావేశం అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలుఅఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు ఈనెల 15వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ లోని నరసారావు పేట లో జరుగుతాయని సంఘ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి గురు పురస్కారానికి మల్దకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రాహ్మణ ప్రధాన అర్చకులు సహస్రాధిక (1050) విగ్రహ ప్రతిష్టాపన రమేషాచారి ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద శర్మ సిద్ధాంతి, టెక్నికల్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ లంకా ప్రసన్న కుమార్ లు తెలిపారు. ఈనెల 15న నరసరావుపేటలోని కాసు కళ్యాణమండపంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. పంచాంగం ఈనెల 13, 14వ తేదీలో అఖిలభారత పంచాంగ కర్తల నిష్ణాతుల సమావేశం జరుగుతుందన్నారు. ఇవ్వ మరియు రమేషాచారి సన్మానం పట్ల దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి బ్రాహ్మణ సంఘం నాయకులు దీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, రాఘవేంద్ర స్వామి మఠాధికారి మధుసూదనాచారి, మనూరు ప్రహ్లాద చారి,బాబురావు, వెంకోబరావు, ముకుందరావు, అశోక్, కైలాసరావు, చంద్రశేఖర రావు నాగరాజు శర్మ, చక్రధరచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.. ఇవ్వ మరియు రమేషాచారి సన్మానం పట్ల దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి బ్రాహ్మణ సంఘం నాయకులు దీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, రాఘవేంద్ర స్వామి మఠాధికారి మధుసూదనాచారి, మనూరు ప్రహ్లాద చారి,బాబురావు, వెంకోబరావు, ముకుందరావు, అశోక్, కైలాసరావు, చంద్రశేఖర రావు నాగరాజు శర్మ, చక్రధరచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలానే
## సియం రేవంత్ రెడ్డి సంకల్పం చరిత్రత్మాకం...



ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులైబీ 13 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం -2018 సెక్షన్ 243డి (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం లో తన నివాసం లో ఏ కే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల లో బీసీ లకి 42 శాతం అమలుకు సియం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినేట్ ఆమోదం తెల్పి రాహుల్ గాంధీ బీసీల అభివృద్ధిన్ని ఆకాంక్షించి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్స్ అనే అంశాన్ని మాగ్న కార్ట లాగ భావించి రేవంత్ రెడ్డి గారి సారద్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశు ద్ధి ని నిరూపించుకుంది.బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం -2018 సెక్షన్ 243డి (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయం.రిజర్వేషన్స్ అమలులో కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీ ల అభివృద్ధి కి సహకరించాలని కోరారు.ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి బీజేపీ ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని %×శ% షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం లో పొందుపరిచిన అంశం జనాభా ధమాషాల రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ లో బీసీ జనాభా 56 శాతం పై చిలుకు కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్ న్యాయపరమైనది అని తెలియజేశారు.



## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణిక్య మరియు విస్డం కళాశాల యజమాన్యం శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో విస్డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి తో పాటు ప్రభాకర్ మల్లారెడ్డి రవీందర్ శ్రీనివాస్ సదానందం సంపత్ తదితరులు పాల్గొన్నారు



## సకాలంలో వర్షాలు కురవాలని శ్రీ విశ్వేశ్వరఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట బొమ్మల గుడి శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సకాలంలో వర్షాలు కురవాలని కరువు కాటకాలు పోవాలని శ్రీ అన్నపూర్ణావిశాలక్ష్మి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి 15 పర్యాయాలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఉదయం 08:30నిమిషాలకు నుండి మధ్యాహ్నం 02:30నిముషాల వరకు పారాయణం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి వారు, భవానీ భజన మండలి భక్తులు పారాయణ%శీ% చేశారు. కార్యక్రమం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులుమండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాదం వితరణ ఆనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ దేవతలను దర్శించుకున్న దేపభాస్కర్‌రెడ్డిసిహెచ్.యాదయ్య

అమీర్పేట్ గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన..దేపభాస్కర్ రెడ్డి, సిహెచ్ యాదయ్య ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మరియు అమీర్‌పేట్ గ్రామం లో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమాల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన బీరప్పఅక్క మహంకాళి దేవాలయం మరియు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్,అంద్య నాయక్,గల్ల శ్రీకాంత్,శ్రీను,బాలయ్య, కేజే ప్రసాద్,యాదగిరి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యేసునీతా లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై13//

నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి కుమారుడు,కుమార్తెల పుట్టు పంచ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ నాయిాముద్దీన్,భిక్షపతి,సత్యం గౌడ్,ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు



## జాగృతి అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత అక్క గారి మీద.

– జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ పైన వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలి. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,–పైగా అన్న మాటలు తెలంగాణ ప్రజల ఊత పదం అని సమర్థించుకోవడం దుర్మార్గం.–తీన్మార్ మల్లన్న మాట్లాడటం తొలిసారి కాదు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 13 (ప్రజా గొంతుక ):గతంలో గౌరవ కేసీఆర్ గారి మీద, కేటీఆర్ గారి మీద, ఇతర నాయకుల మీద కూడా ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడు.మీడియా హౌస్ ముసుగులో ప్రజా ప్రతినిధులను ఆధారాలు లేకుండా నిందించడం, అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు, మహిళా నాయకురాలు కవిత అక్క కు బహిరంగ క్షమాపణలు చెప్పాలి అని ఆయన అన్నారు.

## పాఠశాలను సందర్శించిన మాచర్ల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందరిశించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల సంతోష్ కుమార్.వారు మాట్లాడుతూ స్కూల్ కి కావలిసిన సదుపాయాలు సానిటైజేషన్,కంప్యూటర్స్, స్క్రీన్స్, బ్లాక్ బోర్డ్స్ ఇలా ఇంకా కావాల్సిన సదుపాయాలు అన్ని మన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అన్ని సమకూర్చుతామని మాట ఇచ్చారు.అలాగే కాంగ్రెస్ నాయకులు మాచర్ల సంతోష్ కు పిల్లల మధ్యాహ్నం భోజనం పథకములో గుడ్ల పంపిణికి బిల్లు ఆలస్యంగా వొస్తుంది అని చెప్పగా వెంటనే స్పందించి మాచర్ల సంతోష్ కుమార్ సమస్య ను పరిష్కరించి 10000/– రూపాయలు సమకూర్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కమిటీ మరియు నాయకులు పాల్గొన్నారు



## కొత్తవెంకటేశ్వరరావుకు జాతీయ గౌరవ పుష్కారం తో సత్కరం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలుగు వెలుగు సాహితీ వేదిక మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఎన్టీఆర్ మరియు పీ.వీ నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి గా కొత్త వెంకటేశ్వర్లు మధిరలో పనిచేస్తున్నారు సామాజిక సేవారంగంలో విశిష్ట కృషి చేసినందుకు గానుఈ అవార్డును తెలుగు తేజ%శీ% భారతరత్న పీ.వీ నరసింహారావు జాతీయ పురస్కారం అందించడమైనది. జాతీయ అవార్డు పొందినందుకు సహచర ఉద్యోగులు ఆత్మీయ మిత్రుడు వార్డెన్ జి వెంకటేశ్వర్లు (ఎస్ సి కాలేజీ హాస్టల్ మధిర) అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండించిన గట్టు మొగలయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ఆదివారం రోజున హైదరాబాదులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసు పై జరిగిన దాడిని ఖండిస్తూ, బీసీల రాజకీయ చైతన్యం కోసం ఉద్యమిస్తున్న వారిపై ఇలాంటి దాడులు, కొన్ని రాజకీయ పార్టీల వారు కుట్రపూరితంగా చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు సెక్యూరిటీ పెంచి, హత్యయత్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.



## మండల నూతన వాల్మీకి కమిటీ

కమిటీ అధ్యక్షుడిగా ఉమేష్ నాయుడు.ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, జూలై 13:

% చిన్నంబావి మండల పరిధిలోనీ వివిధ గ్రామాలకు చెందిన వాల్మీకి సభ్యులు కలిసి వాల్మీకి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాల్మీకి కమిటీ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. పాత కమిటీ సభ్యుల పదవి కాలం ముగిసిపోవడంతో కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి సభ్యులు కలిసి మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎమ్ ఉమేష్ నాయుడు, ఉపాధ్యక్షుడిగా ఆర్ సత్యం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా బి యాదగిరి, లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన వాల్మీకి మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు,ని వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి మండల మాజీ అధ్యక్షులు, మండల వాల్మీకి నాయకులు, వాల్మీకి కమిటీ సభ్యులు, వాల్మీకి సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాలుష్యాన్నినియంత్రించకుంటేపరిశ్రమలనుముట్టడిస్తాం

మార్క్సిజం, లేనినిజం ద్వారానే పేదల బతుకులు మార్పు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సి పిఐ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తామని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు.ఆదివారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని బి ఆర్ కె కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ మండల 7వ మహాసభ పిల్లి శంకర్, కడవేరి కౌసల్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం మహాసభను సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మార్క్సిజం లేనినిజం సిద్ధాంతం పునాదులపైన దోపిడి వ్యవస్థను కూలదోసే చైతన్యవంతమైన కార్మిక కర్షక ప్రజా పోరాటాలతోనే శ్రామిక రాజ్యం స్థాపన నిర్మిస్తామని అప్పుడే అసమానతలు లేని కొత్త సమాజంలో పేదల బతుకులు మారుతాయి అని అభిలాషించారు. కుల,మత,ధన,ప్రాంత ప్రాతిపదికన ప్రజల మధ్య వైరుధ్యాల సృష్టిస్తూ అడ్డదారుల్లో వక్ర పద్ధతుల్లో నేటి రాజకీయ వ్యవస్థ కొనసాగుతుందని ఇలాంటి నీచ రాజకీయాల దేశానికి ప్రజాస్వామానికి పెను ప్రమాదకరమని అన్నారు. రాజకీయాల్లోకి యువత విద్యార్థులు నిస్వార్థంగా సేవలందించేందుకు ముందుకు రావాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమిత్ షా కమ్యూనిజని అంతం చేస్తామని విర్రవీగుతున్నారని కమ్యూనిజానికి అంతం లేదని దోపిడి కొనసాగినంత కాలం కమ్యూనిజం అజరామ రంగ ఉంటుందని అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేయడం సబబు కాదని, బూటకపు ఎన్కౌంటర్ అపాలని అన్నారు. ప్రభుత్వం మావోయిస్టుల భౌతిక కాయాలను కూడా ఇవ్వడానికి కూడా వణుకుతుందంటేనే కమ్యూనిజం బలం ఏందో తెలుస్తుందని అన్నారు. బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ రాజకీయాలలో రోజుకో పార్టీ మారుతూ పూటకో పార్టీ కండువా కప్పుకుంటూ అధికార పదవులకై వెంపర్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు ఏ పార్టీలో ఎందరున్నారో లెక్క తేల్దామా అని సవాల్ విసిరారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజలలో మమేకమవుతూ ప్రజా పోరాటాలను నిర్మించాలని, ప్రజా సంఘాలను విస్తరించాలని పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా 2026 డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని అన్నారు. సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని, స్థానిక పరిశ్రమలో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మల్కాపురం, కైతాపురం, దేవులమ్మ నాగారం, పీపల్ పహాడ్, తంగడపల్లి లక్కారం చౌటుప్ప చెరువులను కృష్ణ జలాలతో నింపాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీస్ రోడ్డు వెంటనే పూర్తి చేయాలని, మండలానికి బస్ డిపో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై విరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, నాయకులు ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, కొండూరు వెంకటేష్, ఉడుత రామలింగం, దాసరి అంజయ్య, ఎస్ ఏ రెహ్మన్, దాసరి యాదయ్య, కుంటి పాపయ్య, సింగపంగా బుచ్చయ్య బోయిని యాదయ్య, రొండి నరసింహ, గడ్డం యాదయ్య, దాసరి కృష్ణ, గుండెబోయిన భాస్కర్, దాసరి మనోహర్, బద్దుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై దాడి పాల్పడ్డ వారిపై
# కఠినమైన చర్యలు తీసుకోవాలి

హుజురాబాద్ నియోజకవర్గ మల్లన్న టీం వైస్ ఇంచార్జ్. కొండపాక మున్నూరు కాపు జనరల్ సెక్రెటరీ దాట్ల శ్రీనివాస్.



బీసీల కొరకు గల మెత్తిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని క్యూ న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లన్న టీం నియోజకవర్గ వైస్ ఇన్చార్జ్ కొండపాక మున్నూరు కాపు జనరల్ సెక్రెటరీ దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్యూ న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ఉమ్మడి మెదక్ జిల్లా
# ఇప్పుడు బిజెపి కంచుకోట,

- బి ఆర్ ఎస్ నుంచి బిజెపిలోకి చేరికలు,- ప్రజలందరి చూపు బిజెపి వైపు,
- అభివృద్ధి ఆత్మ గౌరవం బిజెపి తోటే సాధ్యం రఘునందన్ రావు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జులై 13,

నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ స్థాపన లక్ష్యంగా ఈరోజు మెదక్ ఎంపీ గౌరవనీయులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో భారతి నగర్ 111 డివిజన్ చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు అంజలి,అలివేలు, ఊర్మిళ, అనంతలక్ష్మి, సరస్వతి, నాగరాణి, అనసూయ, జహ్రబి, విశాల్, నవీన్ బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్ చారి, సునంద, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ నూతన గుడి నిర్మాణం


నిర్మాణం దాత వరకాంతం జంగారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో బంగారు మైసమ్మ పురాతన దేవాలయాన్ని తీసివేసి అదే స్థలములో నూతన దేవాలయ నిర్మాణం కొరకు ఆదివారం రోజు అమ్మవారికి పూజలు చేసి శాస్త్ర ప్రకారం పెద్దల సమక్షంలో పాత గుడిని తీసివేయడం జరిగినది. నూతన బంగారు మైసమ్మ గుడి నిర్మాణ దాత గా వర్కాంతం జంగారెడ్డి సహకారంతో నిర్మించడం జరుగుతుందని బంగారు మైసమ్మ దేవాలయ ప్రధాన కార్యదర్శి చీమర్ల లింగస్వామి తెలియజేశారు. చీమర్ల లింగయ్య మాట్లాడుతూ నిర్మాణం దాతగా వరకాంతం జంగారెడ్డి సహకారం మరువలేనిదని అన్నారు.ఆయన ముందుకు రావడం జరిగిందని జంగారెడ్డి కి ఎల్లవేళలా కృతజ్ఞత ఉంటామని తెలియజేశారు. గుడి నిర్మాణం దాత వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ బంగారు మైసమ్మ గుడి నిర్మాణంలో నేను పాలు పంచుకోవడం మా యొక్క అదృష్టమని ఈ యొక్క అవకాశం ఇచ్చిన దేవాలయ కమిటీ కార్యవర్గానికి మరియు కుల పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిలో దేవుని పట్ల ప్రేమ కలిగి ఉండాలని భక్తి భావం పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. దైవాన్ని మించిన ధనం ఏది లేదని దైవమే అన్నిటికి మూలం అని మనం బ్రతికి ఉన్నన్నాళ్ళు దైవాన్ని ప్రార్థన చేసుకుంటూ దేవుని పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలని తెలియజేశారు. ప్రతిరోజు ఏదో ఒక దేవాలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నట్లయితే మానసిక వికాసం ప్రశాంతత విజ్ఞానం మనశ్శాంతి కలుగుతాయని తెలియజేశారు. ఎన్ని సమస్యలు ఉన్న ఎన్ని కష్టాలు ఉన్న ఎన్ని ఒడిదుడుకులు ఉన్న అన్నిటికీ పరిష్కారం దైవ ప్రార్థన అని తెలియజేశారు. అందుకనే పెద్దలు దేవాలయాలను క్షేత్రాలను సందర్శించి దైవ కృపను పొందాలని తెలియజేశారు. మన గ్రామములో చాలా పురాతనమైన బంగారు మైసమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ఈ యొక్క ఆలోచన చేసిన పెద్దలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నరసింహ ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్,కోశాధికారి బొమ్మ సాలయ్య,బొమ్మ మైసయ్య,ఎల్లమ్మ తల్లి దేవాలయం అధ్యక్షులు బొమ్మ కిష్టయ్య,మాజీ సర్పంచ్ కొడతాల మహేందర్ గౌడ్ సురుగు శ్రీను, సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ రాజు రెడ్డి, ఊదరి రమేష్, బొమ్మ బిక్షం, వడ్డేపల్లి పెంటయ్య, బొమ్మ పుల్లయ్య, బొమ్మ లింగస్వామి, బొమ్మ నరసింహ, కొయ్యూరు బాబు, ఊదరి రవి, బొమ్మ సుమన్, బొమ్మ వెంకట్, బొమ్మ రాములు, బొమ్మ లక్ష్మయ్య, బొమ్మ మహేష్ బొమ్మ లింగస్వామి వడ్డేపల్లి బిక్షపతి కుంటి లింగస్వామి చీమర్ల రాములు వడ్డేపల్లి రాములు కుంటి పాపయ్య కుంటి పారిజాత ఏసూరి అండాలు కుంటి యాదయ్య, కుంటి మల్లయ్య, కుంటి పార్వతమ్మ,కుంటి దేవేంద్ర,మల్కాపురం సుగుణమ్మ,కుంటి గాలయ్య,పెద్ద బొమ్మ రాములు కుంటి నరసింహ, వడ్డేపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి పరమేష్, పెల్లి కృష్ణ, బొమ్మ యాదయ్య, పెద్ద బొమ్మ యాదయ్య, బాబు శంకర్,సుక్క యాదయ్య చీమర్ల గాలయ్య,మూడుగుల జంగయ్య,నరసింహ లింగయ్య,గడ్డం ప్రభాకర్,చీమకండ్ల మల్లేష్,మల్కాపురం లింగస్వామి బొమ్మ వంశీ, బొమ్మ మల్లేష్, వడ్డేపల్లి స్వామి బొమ్మ యదమ్మ చింతకింది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయం




మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై13:: దూల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి అదే గ్రామానికి చెందిన వంటేరు సిద్ధారెడ్డి సహకారంతో రామిని వీరేశం పాఠశాలకు 20,000 రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకి ఉదయాన్నే ప్రార్థన చేయడానికి గాని అదేవిధంగా విద్యార్థులకు అప్పుడప్పుడు జరిగే ఆట పోటీల సందర్భం లో సౌండ్ సిస్టం అనేది అవసరం ఉంటుందని గ్రహించి, పాఠశాల విద్యార్థులకు అటువంటి లోటనేది ఉండకుడదు అనే ఉద్దేశంతో పాఠశాలకు సౌండ్ సిస్టంను విరాళంగా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఉన్నటువంటి సమస్యను గ్రహించి ఆర్థిక సహాయం చేసినటువంటి రామిని, వీరేశం కు అదేవిధంగా అందుకు సహకరించినటువంటి వంటేరు, సిద్దారెడ్డి లకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం వారు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల బృందం వారు గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒకే వేదికపై హాజరైన పూర్వ విద్యార్థులు

అ"పూర్వ" సమ్మేళనం ..! ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఇరవై ఎనిమిది ఏళ్ల క్రితం..అంతా ఒకే బడిలో..ఒకే తరగతి లో చదువుకున్న విద్యార్థులు ..పెళ్లిళ్లు, ఉద్యోగాలు,కుటుంబ బాధ్యతల్లో ఎవరికి వారు ఇన్నాళ్లు కాలం గడిపారు.ఒక్కసారి ఆనాడు చదువుకున్న బాల్య స్నేహితులందర్నీ కలవాలన్నా ..పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి నాంది పలికింది.రాయికల్ పట్టణం బాలుర పాఠశాలలో 1996 -1997 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం మండలంలోని మూట పెల్లి గ్రామంలో వేదికగ సమావేశం అయ్యారు.పాఠశాల దశలో చేసిన అల్లరి పనులు,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు,ఎవరెవరు ఎక్కడ స్థిరపడ్డారన్న విషయాలు,ఇలా ఎన్నో అంశాలు ఇరవై ఎనిమిది సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థి దశలో జరిగిన సంఘటనను గుర్తుకు తెచ్చుకున్నారు.ఒకనాటి స్నేహాన్ని... అప్పట్లో జరిగిన మధురానుభూతులను ఒక్కొక్కటిగా స్మరించుకుంటూ...ఆనంద డోలికల్లో మునిగి పోయిన పూర్వ విద్యార్థులు... ఇందుకు ఒక వేదికను ఏర్పాటు చేసుకుని చిన్న నాటి అనుభవాలు, విద్యా భోదన చేసిన గురువులతో సాగిన సంఘటనలను యాది చేసుకుంటూ... ఆడుతూ పాడుతూ కేరింతలు కొడుతూ సందడిగా గడిపారు.ఈ సమ్మేళనానికి దుబాయ్,ముంబై, హైదరాబాద్ కరీంనగర్,జగిత్యాల,కోరుట్ల,మెట్ పెల్లి,పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు అంతా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రత్నాకర్,చౌటుపల్లి మహేష్,మచ్చ శేఖర్,మండ రమేష్,రాచర్ల ఆంజనేయులు,చిలివేరి సురేష్,కదార్ల శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్,దేవరాజాం,పడాల రమేష్,సింగిడి రమేష్, బెజ్జంకి హరికృష్ణ,నరేందర్, జగన్, పోచయ్య, తిరుపతి రెడ్డి, దొంతి మధు, బైరి శ్రీనివాస్,పూరెల్లి శ్రీనివాస్, యాచమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మహాత్మా గాంధీ చరఖా అవార్డ్ కు ఎంపికైన..

-కుచ్చినట్ల గ్రామానికి చెందిన ఆమ్రేష్,

హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఇది మీ నిరంతర కృషి, నిబద్ధత, మరియు సామాజిక విలువల పట్లచూపిన అంకితభావానికి ప్రతిఫలంగా వచ్చిన గౌరవం.మీ సేవా ప్రవృత్తి, ప్రేరణాత్మక నాయకత్వం, మరియు యువతలో స్ఫూర్తిని నింపే శ్రమలను ఈ అవార్డ్ సమర్ధంగా ప్రతిబింబిస్తుంది.



# పద్మశాలి యువజన యువజన సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు మన మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు, వన భోజన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో డిజె పాటలతో పోతు రాజుల విన్యాసల మద్య మార్కండేయ దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వనబోజన కార్యక్రమం వీరాపూర్ రోడ్డులోని మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, ప్రధాన కార్యదర్శి అడేపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ఎలిగేటి సతీష్, కార్యదర్శులు అనుమల్ల చంద్రతేజ గంట్యాల ప్రవీణ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, శ్రీరాముల సత్యనారాయణ, మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల రమేష్, ఎలిగేటి రాజకిషోర్, అష్టమవాడ పెద్దలు గూడూరి పొట్టయ్య, సామల్ల రాజేశం, సత్యనారాయణ, సిరిపురం రఘు, ఆడేపు నర్సయ్య, సామల్ల గోపాల్, గజెంగి అశోక్, గోపాల్, సంఘ సభ్యులు మహిళా సంఘం, పోపా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగాం జిల్లా,బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామం లో ఇటీవల మృతి చెందిన తుప్పతి లక్ష్మి కుటుంబాన్ని పోతుల రాములు యాదవ్ పరామర్శించి మనోధైర్యాన్ని నింపి నేనున్నానని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం గా 6000 రూపాయలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద ఉందని ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ సహాయాన్ని ఎల్లప్పుడూ మర్చిపోలేము అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బుడిగే రామచంద్రం, వస్పరి నరసింహులు, నీల పాపయ్య ,తుప్పతిసిద్ధులు, బోడ సిద్ధులు ,తుప్పతి శ్రీనివాస్, బాలయ్య, కొక్కలకొండ సిద్ధులు, కోక్కల కొండ. లింగం ,తుప్పతి భాస్కర్ ,మామిడి ఐలయ్య, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# దోస్తుల కుటుంబ సభ్యులకుఆర్థికసహాయం

రెండు కుటుంబాలకు 70 వేల నగదు అందజేత
మహమ్మదాబాద్ జూలై 13 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన సిహెచ్ హనుమంతు, బోట్ల గడ్డ తండా కు చెందిన మోహన్ ఇటీవల మరణించారు. తమతో పాటు కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అకస్మాత్తుగా చనిపోవడంతో వారునిరుపేద కుటుంబాలు కావడంతో పుట్టా పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు ఆదివారం నాడు గాధిరాల గ్రామానికి చేరుకుని ఒక్కొక్క కుటుంబానికి . 35000 వేల రూపాయల చొప్పున ఇద్దరు కుటుంబాలకు రూ .70 వేలు రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అధైర్య పడద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన కొడకంచి శివ.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 13: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ తనయుడైన కొడకంచి శివ ప్రసాద్ గౌడ్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాష్ట్ర మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మర్యాద వారి పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు కొత్త రేషన్ కార్డులు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 13: మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పత్రికా ప్రకటనలు మాట్లాడుతూ 10 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ, 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు,11.3 లక్షల మందికి చేరనున్న ప్రయోజనం, మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 94 లక్షలు,3.14 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం, ఇప్పటికే 13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ, నిరంతరం కొనసాగునున్న రేషన్ కార్డుల ప్రక్రియ, పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కొడకాంచి సుదర్శన్ గౌడ్ అన్నారు.

# వర్షాలు కురవాలని బోనాలు



ప్రజా గొంతుక న్యూస్/ ఆలేరు ప్రతినిధి/ సందీప్యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శివ లాల్ తండా గ్రామంలో మహిళలు వర్షాలు కురవడం లేదని, పంటలు పండడం లేదని ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భావించి రైతుల బాధ రైతులకు తెలుస్తుంది అని చెబుతూ వాళ్ళ కులదైవమైన ఎల్లమ్మ ఊరు ఆడపడుచులంతా ఆడుతూ పాడుతూ ఘనంగా బోనాలు చేయడం జరిగింది

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా

# నియమితులైన శ్రీ పల్లె శ్రీనివాస్ గౌడ్ కి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ / ఆలేరు ప్రతినిధి/ సందీప్ టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన శ్రీ పల్లె శ్రీనివాస్ గౌడ్ గారికి పూలమాలతో శాలువతో ఘన సన్మానం చేస్తూ రెండో వార్డు వారణాసి మార్క్ గారు మాట్లాడుతూ మంతపురి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జీవితం మొదలుపెట్టి ఎంతో కష్టపడి ఇవాళ తెలంగాణ రాష్ట్ర టి పి సి సి కార్యదర్శిగా పేరు సంపాదించుకున్నారని అభినందనలు తెలియజేశారు కావున ఆయన కష్టపడ్డ కష్టానికి పార్టీ నుండి ఇది చిన్న పదవి అని చెప్పుకొచ్చారు ఆయనను ఇక ముందు రానున్న రోజులలో ఇంకా గొప్ప పదవిలో చూడాలని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఎజాన్ జాన్ వెస్లీ మహేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం

ప్రజా గొంతుక న్యూస్, (జులై 13)సూర్యాపేట:

తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర బీసీ జేఏసీ సమన్వయకర్త వట్టే జానయ్య ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఆదివారం తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ రాబోతుంది అని చెప్పడంతో బీసీలను అనరుదొక్కాలని కార్యాచరణతో ఉన్న కవిత. కవిత పంపించిన జాగృతి అనుచరులను తీన్మార్ మల్లన్న ఆఫీసు పై దాడిని నిరసిస్తూ ఇకపై మేము ఏ పార్టీలో ఉన్న బీసీల మందరం ఒక్కటే మేము అందరం ఒక్కటై ప్రతి దాడికి దిగితే మీరు మిగలరు దయచేసి ఇప్పటికైనా కవిత మేలుకొని ఇలాంటి దాడులు మరోసారి పునరావృతం అయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ ,మీర్ అక్బర్, వల్లాల సైదులు, కుంభం వెంకన్న, కుంభం నాగరాజు,బొమ్మగాని సైదులు, తగుళ్ల జనార్ధన్ వీరబోయిన సైదులు, కోల కరుణాకర్ ముదిరాజ్,కోటేష్,శివ,పవన్,కరుణాకర్, వట్టే లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు

మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి
ఆర్థిక సహాయం అందించిన గంగం సతీష్ రెడ్డి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,రామచంద్రపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, సుంకె నగేష్ మృతదేహానికి బచ్చన్నపేట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఒక కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని , ఈ సందర్భంగా గంగం సతీష్ రెడ్డి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను అందించారు. సందర్భంగా మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి జావేద్, కోనేటి స్వామి ,షబ్బీర్ , మునిని రాజు, జలంధర్, ఇంద్రారెడ్డి, నాగరాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# నవ సమాజానికి స్ఫూర్తి వనజీవి రామయ్య

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత జిల్ల నరేష్ రచించిన వనజీవి రామయ్య జీవిత చరిత్ర పుస్తకం వనజివికి వందనం ' విత్తనం నుండి మహ వృక్షం దాకా ' అనే పుస్తకాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా మరియు రాష్ట్ర విప్ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ అలాగే మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ మరియు వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి సమక్షంలో చాలా అట్టహాసంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నేటి యువతకు నవ సమాజానికి స్ఫూర్తి దయకమైన వ్యక్తి వనజీవి రామయ్య గారి ఆశయాలను కొనసాగిస్తూ వారి భావాలను ప్రపంచవ్యాప్తంగా చాటేలా వారి జీవిత చరిత్రనీ పుస్తక రూపంలో అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందలు తెలుపుకుంటూ మీరు ఇలాగే స్వచంద సేవ కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.అనంతరం డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ మరియు ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ వనజీవి లెగసీ నీ కొనసాగిస్తునందుకు వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ

### రాష్ట్ర హై కోర్టు జడ్జి అండ్ పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్

### పెండింగ్ కేసులు  పరిష్కారానికి అందరూ సహకరించాలి

### ఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి





**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**

న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి అండ్ పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఓదెల మండలంలో  నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టును హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్ర హైకోర్టు  జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్  ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో  స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి  జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ..  ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజలకు సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.  పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో  అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి  మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని, న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని  తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు,  జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం ఏర్పాట్లకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు  హైకోర్టు జడ్జి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్ కుమార్,  ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్స్ ర్యాంకర్ ను సన్మానించిన నాగుర్ల




ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ జూలై 13 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఇటీవల 2025లో ప్రకటించినటువంటి సివిల్స్ ఫలితాలలో 11వ ర్యాంకు సాధించిన ఇట్టబోయిన సాయి శివాని ని  తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఘనంగా  సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో కఠోర శ్రమ చేస్తే తప్ప సివిల్స్ లో ర్యాంకు సాధించడం అంతా సులభం కాదు అని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,గొప్ప సంకల్పంతో,గొప్ప లక్ష్యంతో కష్టపడి సాయి శివాని దేశవ్యాప్తంగా 11వ ర్యాంక్ సాధించింది అని అన్నారు.కష్టపడి చదివేటువంటి వారికి ఏది కూడా అడ్డు కాదు అని, ఎటువంటి  కోచింగ్ లు తీసుకోకుండా,  స్వతహగా ఇంట్లోనే ఒంటరిగా కష్టపడి  ఉత్తమ ర్యాంకు సాధించిందని,తనకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్స్ ర్యాంకర్ సాయి ఆమె తల్లిదండ్రులు,పరకాల ఆర్డిఓ నారాయణ,ఎ.ఎస్.ఓ మేడ ప్రవీణ్, పరిటాల బాలకృష్ణమూర్తి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మూడు గ్రామాల ప్రజలు తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పి యం కిసాన్ యోజన,ఎస్ బి ఐ రివార్డ్స్ ,ఏ పి కేఅనే  వాట్సప్ లింక్‌ల పట్ల జాగ్రత్త ఉండాలి...

### జిల్లా ఎస్పీ..... శరత్ చంద్ర పవార్, ఐ పి ఎస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 13



ఇటీవల ఒక ప్రకటనలో, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు పి యం కిసాన్ యోజన లేదా ఎస్  బి ఐ రివార్డ్‌లకు సంబంధించినవిగా చెప్పుకునే వాట్సాప్, టెలిగ్రామ్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రసారం అవుతున్న లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలని హెచ్చరించారు.ఈ లింక్‌లు తరచుగా నకిలీ ఏ పి కే మొబైల్ అప్లికేషన్ ఫైల్‌లకు దారితీస్తాయి. సైబర్ నేరస్థులు పి యం కిసాన్ లేదా ఎస్ బి ఐ రివార్డ్స్ వంటి పేర్లతో లింక్‌లను మెసేజింగ్ యాప్‌లు మరియు సోషల్ మీడియా ద్వారా పంపిణీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా పొరపాటున ఈ లింక్‌లపై క్లిక్ చేసి యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తే, వారి ఫోన్ హ్యాక్ చేయబడి, నేరస్థులకు వీటికి యాక్సెస్ లభిస్తుందని చెప్పారు.ఒటిపిస్‌బ్యాంక్ ఖాతా వివరాలువ్యక్తిగత సమాచారం
ఒకసారి ఫోన్ హ్యాక్ అయితే, బాధితుడి వాట్సాప్ ఖాతా హైజాక్ చేయబడే అవకాశం ఉందని, అదే నకిలీ లింక్‌బాధితుడి ఫోన్‌లోని కాంటాక్ట్‌లకు స్వయంచాలకంగా ఫార్వార్డ్ చేయబడే అవకాశం ఉందని, దీనివల్లస్కామ్ మరింత వ్యాప్తి చెందుతుందని ఆయన వివరించారు.ఇటువంటి సంఘటనలకు సంబంధించి ఇప్పటికే అనేకఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ మోసాల బాధితులు ఆర్థిక నష్టాలు, అనధికార లావాదేవీలు మరియుడేటా గోప్యత ఉల్లంఘనలకు గురయ్యారని ఎస్పీ ప్రజలకు సూచించారు.అనుమానాస్పద వాట్సాప్ లింక్‌లపై క్లిక్ చేయవద్దు.మీకు పి యం కిసాన్ యోజన  లేదాఎస్ బి ఐ అనే పేరుతో ఏవైనా ఫైల్‌లు లేదాలింక్‌లు వస్తే, వాటిని వెంటనే తొలగించలన్నారు.మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం లేదాఓటీపీ లను ఎప్పుడూ ఎవరితోనూ పంచుకోకండి. ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ అలాంటి సమాచారాన్నిఅడగవు. మీరు అలాంటి సంఘటనలను ఎదుర్కొంటే, వెంటనే వాటిని ఈ క్రింది వాటి ద్వారానివేదించమని మీకు సలహా ఇస్తున్నామని తెలిపారు.సైబర్ క్రైమ్ పోర్టల్: %ఒఒఒ.ఎఎఎవతీఒతీఅఎవ.స్త్రశీఙ.అఅ%లేదా టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి: 1930 అప్రమత్తంగా ఉండండి మరియు డిజిటల్ మోసం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని ఎస్పీ తెలిపారు.